

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 17 ఆగస్టు 2025 పేజీలు : 04


### హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరేతో మార్మోగిన అనంత

# వైభవోపేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







**అనంతపురం కల్చరల్ ఆగస్టు 16**

శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని నగరంలోని పలు కృష్ణ మందిరాలలో ఇస్కాన్ మందిరంలో విశేష పూజలను నిర్వహించారు. ఇస్కాన్ మందిరంలోని రాధాకృష్ణులను ఉదయం తులసీదళాలతో వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు గోపాలకృష్ణుని దర్శించడానికి భక్తులు బారులు తీరారు. ప్రభుత్వం ఉచిత బస్సులు ఏర్పాటు చేయడంతో మహిళలు అధిక శాతం లో ఆలయానికి విచ్చేసి నల్లనయ్యను దర్శించుకున్నారు. హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే తో మంత్రం పట్టిస్తూ తన్మయత్వంతో నృత్యాలు చేశారు. సాయంత్రం పూజలు గరుడోత్సవంతో ప్రారంభించారు. ఉయ్యాలకు పూలహారాలతో అలంకరించి నందుని అందులో ఆశీస్సులు చేసి ఉయ్యాల సేవ ఆనంద పర్వశంగా సాగింది. దీపోత్సవముతో రాధాకృష్ణులు మరి ఇంట్లో తేజోమయంగా భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 11 గంటలకు వివిధ ఫలాలతో సుగంధ ద్రవ్యాలతో ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, అర్ధరాత్రి 12 గంటలకు దాదాపు రెండు టన్నుల పుష్పాలతో అభిషేకం కన్నుల పండుగ సాగింది. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. నగరంలోని జడ్పీ ఎదురుగుండా గీతా మందిరంలో, మూడవ రోడ్డులోని ఉడిపి మందిరం, చెరువు కట్ట పైన ఉన్న గీతా మందిరం లో ని పాశుపతాస్త్ర అర్జునానికి అందజేస్తున్న శ్రీకృష్ణుని మందిరం ఇలా అనేక కృష్ణ మందిరాలలో విశేష పూజలు అలంకరణ చేశారు.

# ధర్మవరంలో ఉగ్ర కలకలం



కొత్వాల్ నూర్ మహమ్మద్ (ఫైల్ ఫోటో)

**నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నట్లు పోలీసుల అనుమానాలు...!**

**లోతుగా విచారిస్తున్న పోలీసులు.**

**విచారణ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తాం ఇన్చార్జ్ డీఎస్పీ నరసింగప్ప**

**ధర్మవరం, ఆగస్టు16 (ప్రభాతవార్త)**

దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకుని దేశభక్తి భావంతో నిండి ఉన్న నేపథ్యంలో శనివారం ఉగ్రవాద కదలికలతో ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైంది. శ్రీ సత్యసాయి జిల్లాలో ఉగ్రవాద కదలికలు బయటపడడంతో స్థానిక ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చెప్పాలంటే ధర్మవరంలో ఉగ్రవాద మూలాలు వెలువడడం శ్రీ సత్య సాయి జిల్లాలోనే తీవ్రకలకలం రేపింది. నిషేధిత ఉగ్రవాద సంస్థలతో స్థానికంగా ఉన్న ఓ వ్యక్తికి సంబంధాలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అందుకు సంబంధించి పక్కాసమాచారంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దాదాపు ఐదు నిషేధిత ఉగ్రవాద సంస్థలతో ముస్లీం యువకుడు వాట్సాప్ గ్రూపులలో ఉంటూ ముస్లీం యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించేలా పనిచేస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ వ్యక్తిని నాలుగు రోజుల క్రితం ఐబీ, ఎన్ఐఏ పోలీసులు అదుపులోకి తీసుకుని లోతుగా విచారణ చేస్తున్నారు. ఏఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయో తెలుసుకోవడంతో పాటు,స్థానికంగా యువతను ఆ ఉచ్చులోకి లాగే ప్రయత్నాలు జరిగాయా అన్న కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తు న్నారు. ఇందుకు సంబంధించి వివరాలను ధర్మవరం ఇన్చార్జ్ డీఎస్పీ నరసింగప్ప పలు వివరాలను శనివారం వెల్లడించారు.

ధర్మవరం పట్టణంలోని లోనికోటకు చెందిన కొత్వాల్ నూర్ మహమ్మద్(45) నివాసముంటున్నారు. నూర్ మహమ్మద్ స్థానిక మార్కెట్ వీధిలోని ఓ ముస్లిం బిరియాని సెంటర్లో వంటమనిషిగా పనిచేస్తున్నాడు. అయితే నూర్ మహమ్మద్ వ్యవహారశైలితో పాటు నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాల గురించి కొద్ది రోజులకు సమాచారం అందింది. దీంతో రహస్యంగా పోలీసులు అతని వ్యవహారశైలిపై నిఘావేసి పక్కా సమాచారం తో గత నాలుగు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. తమ విచారణలో వాట్సాప్ చాట్ నూర్ మహమ్మద్ యాక్టివ్‌గా ఉన్నట్టు గుర్తించామన్నారు. అంతేకాకుండా ధర్మవరంలో నూర్ మొహమ్మద్ ఆయన కుటుంబ సభ్యులు ఎంతకాలంగా నివాసముంటున్నారు, గతంలో ఎక్కడ ఉండేవారు ఆయన సన్నిహితులు తదితర విషయాలపైనే కాకుండా గతంలో ఏం చేస్తుండే వాడో పోలీసుల విచారణలో తేలాల్సింది. ఏదిఏమైన అన్ని కోణాల్లో సంపూర్ణ విచారణ కొనసాగించిన తరువాత వివరాలు అందజేస్తామన్నారు.





నూర్ మహమ్మద్ ఓటరు కార్డు

**స్థానిక యువతలో ఉగ్రవాద సానుభూతిపరులు...! ..**

ధర్మవరంకు చెందిన నూర్ మహమ్మద్‌తో పాటు మరి కొంతమంది యువకులు ఈ ఉగ్రవాద కరికాల పాలకు ఆకర్షితులైనట్లుగా తెలుస్తోంది. తాజాగా ఇదే ధర్మవరంలోని ఎర్రగుంట ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ రియాజ్ శుక్రవారం రాత్రి నో ఇండియా...ఐలవ్ పాకిస్తాన్ అంటూ వాట్సాప్ స్టేటస్ లో పోస్ట్ చేయడం. ఈ వాట్సప్ స్టేటస్ వీడియో ధర్మవరం సోషియల్ మీడియాలో హల్చల్ కావడంతో సమాచారం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నూర్ మహమ్మద్‌తో పాటు పట్టణానికి చెందిన మరి కొంతమంది ముస్లిం యువకులు ఈ ఉగ్రవాద సంస్థలకు సానుభూతిపరులుగా మారినట్టు స్పష్టం అవుతోందని ఆటో డ్రైవర్ రియాజ్ తో పాటు మరికొంతమంది యువకులను అనుమానితులుగా విచారిం చాల్సి ఉంటుందని అంతేకాకుండా ఎన్ ఐ ఏ అధికారులు విచారణ మరింత లోతుగా నిర్వహించాల్సి న అవసరం ఉందన్నారు.



నూర్ మహమ్మద్ ఇల్లు

**ధర్మవరంలో అధికంగా ఇతర దేశాల వలస ముస్లిం కార్మికులు...!**

ధర్మవరం ప్రాంతంలో చేనేత రంగాన్ని నమ్ముకుని అనేకమంది ఇతర ప్రాంతాల నుండి వచ్చి చేనేత వృత్తిలో స్థిరపడిపోయారు. చేనేత కార్మికులతో పాటు పట్టు చీరల డిజైనర్ వృత్తిని ఆధారంగా చేసుకుని బంగ్లాదేశ్ కలకత్తా ముంబై వంటి ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ముస్లిం కుటుంభాలు ధర్మవరంలో నివాసాలు ఏర్పరచుకున్నారు. అధిక సంఖ్యలో ముస్లిం యువకులు ధర్మవరంలో నివాసం ఉండడంతో పాటు వారి కార్యకలాపాలు ఎలా ఉంటాయో ఎవరికీ తెలియదు. ప్రస్తుతం ఉగ్రవాద సంస్థల మూలాలు బయటపడడంతో ధర్మవరం ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందిన రోహింగ్యాలు ధర్మవరం ప్రాంతంలో అధిక శాతం ఉన్నట్టు ధర్మవరం ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో నివాసం ఉండాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వ్యాగన్‌లలో వస్తున్న యూరియా ఏమవుతోంది

**- ధనార్జనే తప్పా రైతుల కష్టాలను పట్టించుకోని ప్రజా ప్రతినిధులు**

**- స్వాతంత్ర్య వేడుకల్లో మద్యంపై ప్రసంగమా - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, ఆగస్టు 16 ప్రభాతవార్త**

రైతులకు అందించేందుకై వ్యాగన్ల కొద్ది సరఫరా అవుతున్న యూరియా రైతులకు అందకుండా ఎక్కడికి వె ళ్తోందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. యూరియా టన్నుల కొద్ది వ్యాగన్ల ద్వారా డిస్ట్రిబ్యూటర్లకు వస్తున్నా రైతులకు మాత్రం అందుబాటులో లేకపోవడంతో బ్లాక్ మార్కెట్‌లో రైతులు అధిక ధరలకు కొనాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. జిల్లాలో రైతాంగం పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఖరీఫ్, రబిలో అతివృష్టి, అనావృష్టిలతో రైతులు నష్టపోయిన ప్రభుత్వ పరంగా సాయం మాత్రం అందలేదన్నారు. ప్రస్తుత ఖరీఫ్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు వేరుశనగ పంటను సాగు చేయలేకపోయారని, ప్రస్తుతం కురుస్తున్న

మిగతా 4లో...

## సర్దార్ గౌతు లచ్చన్న జీవితం స్ఫూర్తిదాయకం

**పుట్టపర్తి(కల్చరల్), ఆగస్టు 16, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమ కారకుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తదితరులు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం, జమీందారీ వ్యతిరేక పోరాటం, హరిజన సేవ, మద్యపాన నిషేధం వంటి రంగాల్లో లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై ఆయన జీవితాంతం శ్రమించారని గుర్తుచేశారు. సర్దార్ గౌతు లచ్చన్న 1909 ఆగస్టు 16న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ, శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. చిన్ననాటి నుంచే సామాజిక చైతన్యం కలిగి స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, ఇతర ప్రధాన పోరాటాలలో పాల్గొన్నాడు. అతను బెర్హంపూర్, రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో పాటు అనేక సార్లు జైలు జీవితం అనుభవించాడు. అనేకసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించారు. గిరిజన, రైతు, కూలీల హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన యోధుడు అని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19న కన్నుమూశారు. కానీ ఆయన చూపిన మార్గం, చేసిన త్యాగం, సాధించిన విజయాలు ఈ రోజు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయని , ఆయన చూపిన మార్గంలో విద్యార్థులు, యువత అనుసరిస్తు సమాజ శ్రేయస్సు కు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రివెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, ఏపీఎంఐపీ పీడి సుదర్శన్, సమాచార శాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

## సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**- కలెక్టరేట్ లో అధికారికంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలు - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్**

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 16 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్లో తొలిసారిగా అధికారికంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, ఈడిగ కులస్తులు, ప్రజాప్రతినిధులు, అధి కారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో సర్దార్ గౌతు లచ్చన్న పాత్ర చాలా కీలకమని.. ఆయన పోరాట పటిమ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా ఉంటుందని అన్నారు. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించా లని ముఖ్యమంత్రి చంద్రబాబుకు.. ఎమ్మెల్యే గౌత శిరీషతో పాటు తాము కూడా విజ్ఞప్తి చేశామన్నారు. ప్రభుత్వం ఈసారి అధికారికం గా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని.. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు

మిగతా 4లో...



సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి

## జీతాలు రాక...ఉద్యోగులు విలవిల...!

**- ఎస్సీ కార్పొరేషన్‌లో ఏడు నెలలుగా పెండింగ్**

**- ఏపీఈడబ్ల్యూఐడీసీ ఉద్యోగులకు నాలుగు నెలలుగా**

**- తెలిసినా పట్టించుకోని ఆయా శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు**







ఎస్సీ కార్పొరేషన్, ఏపీఈడబ్ల్యూఐడీసీ కార్యాలయాలు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

ప్రతి నెల ఉద్యోగులకు జీతాలు చెల్లించాల్సిన బాధ్యత ఆయా శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులదే. కానీ ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగులకు ఏడు నెలలుగా, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఉద్యోగులకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించలేదు. దీంతో ఉద్యోగులు విలవిలాడుతున్నారు.

అనంతపురం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో దాదాపు పది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇక్కడ సబ్సిడీ రుణాలు మంజూరు, షాపింగ్ కాంప్లెక్స్ మెయింటినెన్స్, రుణాలు రికవరీ, తదితర విధులు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం

మిగతా 3 లో...

## బ్యాంకు భారీ దోపిడీ కేసులో కీలక నిందితుడు అరెస్ట్

**హిందూపురం టౌన్ ఆగస్టు 16 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హిందూపురం రూరల్ తూముకుంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చోరీ కేసులో ప్రధాన నిందితుడిని హిందూపురం పోలీసులు పట్టుకున్నారు. గత నెలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దాదాపు 13 కేజీల బంగారు ఆభరణాలు, 40 లక్షల రూపాయల నగదు భారీ దోపిడీ జరిగిన విషయం తెలిసిందే. శనివారం హిందూపురం డి.ఎస్.పి మహేష్ కార్యాలయం నుండి వెలువడిన ప్రకటన మేరకు డి.ఎస్.పి మహేష్ ఆధ్వర్యంలో సిఐలు, సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గత 20 రోజులుగా కేసు విచారణలో భాగంగా పలు రాష్ట్రాలలో పర్యటించారు. ఆయా రాష్ట్రాల నేరస్తులను విచారించి నేర స్థలంలో లభించిన సాంకేతిక ఆధారాలను బట్టి హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ కుమార్ పన్వార్ బృందం చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. కేసు విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. అయితే చోరీకి గురైన సొత్తు రికవరీ కావాల్సి ఉందని తెలిపారు.

## గరిశనపల్లెలో వాటర్ ఏటీఎం ప్రారంభం

**మంత్రి సతీమణి త్రివేణి చేతుల మీదుగా ప్రారంభం.**



వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ సతీమణి త్రివేణి

**బత్తలపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గాన్ని ఆరోగ్యవంతమైన గ్రామీణ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంకల్పబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో పరిశుద్ధ తాగునీరు కీలకపాత్ర పోషిస్తుందని భావించి, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీటి సరఫరా కోసం పలు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో, కోకో కోలా కంపెనీ సహకారంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా బత్తలపల్లి మండలంలోని గరిశనపల్లె గ్రామంలో ఆధునిక వాటర్ ఏటీఎం ఏర్పాటు చేశారు. ఈ సదుపాయాన్ని ఆరోగ్యశాఖ మంత్రి సతీమణి త్రివేణి శనివారం రోజున ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె, మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఇది ధర్మవరం నియోజకవర్గాన్ని హెల్తీ విలేజ్ మోడల్‌గా తీర్చిదిద్దే దిశలో ఒక ముందడుగు అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామాల్లో విస్తృతంగా అందించాలని కోరారు. తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశలో మరిన్ని ప్రాజెక్టులు త్వరలోనే ప్రారంభమవు తాయని త్రివేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ పబ్లిక్ అఫైర్స్ అండ్ కమ్యూనికేషన్స్ శివారెడ్డి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వినయ్ శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణశ్రీ, కంచం లీలావతి, మండల అధ్యక్షులు భాస్కర్, వీరనారప్ప, సచివాలయం సెక్రెటరీ భారతి, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డా॥ కత్తి పద్మారావుకు విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం

**అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త బ్యూరో**



కత్తి పద్మారావు (ఫైల్‌ఫోటో)

తెలుగు సాహిత్యంలో విశేషమైన కృషి చేసి, ఏడు పదుల వయసు పైబడిన ఒక ప్రముఖ సాహితీవేత్తకు ఇస్తున్న విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారాన్ని 2025 సంవత్సరానికి గాను ప్రముఖ కవి, సాహితీవేత్త డా.కత్తి పద్మారావుకు అందజేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సాహిత్య వేత్తలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి (రాయలసీమ), కె.పి అశోక్ కుమార్(తెలంగాణ), గంటేడ గౌరునాయుడు(కోస్తా) జ్యూరీ సభ్యులుగా, మా సాహిత్య సంస్థ సూచించిన నియమ నిబంధనలను అనుసరించి, కొంతమంది సుప్రసిద్ధ సాహిత్య కురువృద్ధుల పేర్లను, వారి అపారమైన నిబద్ధ సాహిత్య కృషిని పరిగణనలోకి తీసుకొని, డా.కత్తి పద్మారావుని ఏకగ్రీవంగా మా విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం 2025 కోసం ఎంపిక చేశారు అని ప్రముఖ కవి, సాహితీవేత్త శాంతి నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. జ్యూరీ సభ్యుల ఏకగ్రీవ ఎంపికను సగౌరవంగా ఆనందంగా ఆమోదిస్తూ డా.కత్తి పద్మారావుకు ఈ పురస్కారాన్ని ప్రకటిస్తున్నాను అని ఆయన తెలియజేశారు. మహా సంస్కృతాంధ్ర భాషాపండితుడు, కవి, గొప్ప చరిత్రకారుడు, సామాజిక తత్వవేత్త, బుద్ధిస్టు, అంబేద్కరిస్టు, మూర్తీభవించిన దళిత బహుజన స్త్రీవాది, హేతువాది, మహా మానవతావాది కత్తి పద్మారావు ఆయన వెల్లడించారు. కట్టెల మోపు, ఈ యుగం మాది, ఒక అస్పృశ్యుని యుద్ధగాథ, తెలుగు సాహిత్య చరిత్ర, ఆత్మగౌరవ స్వరం వంటి శతాధిక గ్రంథ కర్తే కాదు, దళిత మహోద్యమ వ్యవస్థాపకుడు, అంబేద్కరిజమే తన వాక్కూ, వాగ్స్వరంగా, శ్వాసా ధ్యాసగా, నడకగా జీవిస్తున్న మహా నిబద్ధ జీవనశిల్పి అని ఆయన వెల్లడించారు. అటువంటి మహా వ్యక్తిని జ్యూరీ సభ్యులు మా సాహిత్య పురస్కారం కోసం ఎంపిక చేసినందుకు ఎంతో సంతృప్తి పొందుతూ, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని శాంతినారాయణ హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



రామాంజిని సత్కరిస్తున్న దృశ్యం

**హిందూపురం ఆగస్టు 16 ప్రభాతవార్త**

సాధారణంగా ముఖ్యమైన ప్రభుత్వ శాఖల్లో మంచి హోదాలో పనిచేస్తున్న అధికారులకు అవార్డులు రావడం.... వారి నుంచి లబ్ధి పొందిన వారు సన్మానం చేయడం సర్వసాధారణం. అయితే ఓ చిరు ఉద్యోగికి తాము వివిధ పోటీ పరీక్షల్లో సాధన కోసం వెళ్లిన సందర్భంగ్గాగా.. సహకారం.. ప్రోత్సహం అందించిన ఆయన కు వివిధ ఉద్యోగాలు పొందిన వారు ఘనంగా సన్మానం చేసిన అరుదైన సంతోషం కలిగించిన విషయం హిందూపురం లో చోటుచేసుకుంది. హిందూపురం రోడ్లు, భవనాల శాఖ లో గత 33 సంవత్సరాల నుండి గ్యాంగ్ మజ్దూర్ గా పనిచేస్తున్న రామాంజికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర అవార్డు వచ్చిన విషయం తెలిసిన వెంటనే ఉద్యోగ పోటీ పరీక్ష ల్లో సాధన చేసి ఉద్యోగాలు పొందిన వారు హిందూపురం కు విచ్చేసి రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహ లో ఆత్మీయతతో సన్మానించారు. దీంతో చిరుద్యోగి రామాంజి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. నేను నా వంతుగా అప్పట్లో నిరుద్యోలకు ఓ పేదవార్గానికి చెందిన వాడిగా సహకారం అందివ్వ గా నాకు అవార్డు వచ్చిన విషయం తెలుసుకొని ఇలా సన్మానం చేయడం ఎప్పటికి మరచి పోనని కృతజ్ఞతలు తెలిపారు.

## బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు

**హిందూపురం టౌన్ ఆగస్టు 16 ప్రభాతవార్త**



హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురంలో వెలసిన శ్రీ బాలాజీ ఆలయంలో శ్రావణమాసం చివరి పులి వారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు సత్యనారాయణ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మొదట స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించిన అనంతరం, ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## బాల మేధావి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**డి. హిరెహాళ్ ఆగస్టు 16 ప్రభాతవార్త**



కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న బాల మేధావి యాజమాన్యం

యాదవ శ్రేష్టుడు, వాసుదేవ తనయుడు కృష్ణాష్టమి రోజు జన్మించిన సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యం కరస్పాండెంట్లు వన్నూరుస్వామి, నాగరాజు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బాలమేధవి ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని డి. హిరేహాళ్ మండలంలోని కల్యం గ్రామం బాల మేధావి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో భగవద్గీత సంభోదకుడు యాదవ శ్రేష్టుడు, ధర్మ సమస్థాపకులు శ్రీకృష్ణుడు ప్రపంచానికి దిశా నిర్దేశం చేసిన జగద్గురువు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణుని విగ్రహానికి బాల మేధావి యాజమాన్యం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు గోపికల వేషధారణలో హారతినిచ్చి కార్యక్రమానికి సమస్త ఆర్యవర్తమును ఆహ్వానించారు. బాల మేధావి ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక, యశోద వేషధారణలో చూపురులను ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఉల్లాసభరితంగా నిర్వహించుకుని మహాభారతంలో జరిగిన ధర్మం యొక్క వంచన ధర్మమును బట్టి ఉంటుందని ధర్మము యొక్క ఆశయమే ధర్మమని మహాభారతంలో శ్రీకృష్ణుడు వివరించారని విద్యార్థులు తెలియపరిచారు.

## ఘనంగా జననేత బండి క్రిష్టప్ప జన్మదిన వేడుకలు

**డి.హిరెహాళ్ ఆగస్టు 16 ప్రభాతవార్త**



వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అందరివాడు జననేత రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్య క్షులు నాయకుల బండి క్రిష్టప్ప జన్మదిన వేడుకలను ఆప్తులు, మిత్రులు, బంధువుల మధ్య ఘనంగా జరువుకున్నారు. శనివారం



వాల్మీకి సంఘం అధ్యక్షుని జన్మదిన వేడుకల్లో న్యాయవాదులు తదితరులు


రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుల స్వగృహంలో ఆ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు అజయ్ టైలర్‌రఘు, ట్రాక్టర్‌తిప్పేస్వామి, తిప్పేస్వామి, లాలుస్వామి, రుద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సంఘం సభ్యులు, మిత్రులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలకు చెందిన ఆప్తులు పాల్గొని కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుక సంబరాలను జరుపుకున్నారు. కృష్ణాష్టమి రోజు జన్మించడం ఎంతో మహా భాగ్యమని అందుకే ఆ భగవంతుడు ఆయనకు మంచి సహృదయం కల్పించారని అందుకే ఆయన జననేతగా అందరిచేత ఆయన మన్నానులు పొందుతున్నారని వారుతెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలోని రాయదుర్గంపట్టణం, రాయదుర్గంరూరల్, గుమ్మగట్ట, కణేకల్లు,డి.హిరేహాళ్ మండలాలకు చెందిన వాల్మీకి సంఘం సభ్యులతో పాటు ఆయా సామాజిక వర్గాలకు చెందిన బీసీలు, ఇతర సామాజిక వర్గాలకు చెందిన అనేకమంది ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు న్యాయవాదులు సూర్య జాన్సన్, రఘునాయక్, హాలో విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, పెద్ద వ్యాపారి గాజుల భీమరాజులు. లక్ష్మీనారాయణ హమాల్ యూనియన్ సంఘం సభ్యులు గొల్ల బండి నాగరాజు, ఆంజనేయులు, దేవేంద్రప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జై భజరంగబలి నమో ఆంజనేయ పాహిమాం పాహిమాం

**డి.హిరెహాళ్ ఆగస్టు 16 ప్రభాతవార్త**



జై భజరంగబలి నమో ఆంజనేయ పాహిమాం పాహిమాం, జై రామదూత అంజనీపుత్ర వీరాంజనేయ మము కాపాడుము అంటూ భక్తుల నోట ఆంజనేయ స్వామి నామస్మరణం మారు మోగింది. శనివారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో రెండవ శ్రావణ శనివారం ను పురస్కరించుకొని భక్తులు మూలవిరాట్ ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలివచ్చి స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. నాలుగవ శ్రావణ శనివారం రోజున ఆలయ




స్వామివారి ఆలయ ఆవరణలో దర్శనంకు బారులు తీరిన భక్తులు

అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మూలవిరాట్ ఆంజనేయస్వామి విగ్రహమును వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముందుగా స్వామివారి కి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, ఆకు పూజ, బంగారు కలశాలంకరణ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు పూజలతో పాటు కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామి ని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ, కొప్పళ తదితర జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకొని స్వామివారి సేవలో తరించారు. దర్శనార్థమై వచ్చిన భక్తులకు ఆలయ ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, ఎంపీటీసీ గంగాధర, స్వామి వారి భక్తమండలి సభ్యులు సౌకర్యాలు కల్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ గంగన్న, పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## భక్తి శ్రద్ధ లతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కళ్యాణదుర్గం ఆగస్టు 16 ప్రభాతవార్త**



శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారి విద్యార్థులు

కళ్యాణదుర్గం పట్టణములోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో అలరించారు. ఉట్టికొట్టి కన్నుల పండుగ గావించారు. శ్రీ కృష్ణ లీలలు అభినయ గేయాలతో ప్రదర్శించి భక్తి భావాన్ని పెంపొందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథి సత్యనారాయణ పాల్గొని శ్రీకృష్ణాష్టమి విశిష్టతపై వివరిస్తూ కృష్ణా అంటే మన కష్టాలు తీరుతాయని,మన విధులు, వ్యక్తిగత పనులు చేసుకుంటూ శ్రీకృష్ణ నామాన్ని ఉచ్చరిస్తూ ఉంటే జీవితంలో ఎదురయ్యే కష్టాలను అవలీలగా దాటగలమని అన్నారు. ప్రధానాచార్యులు కరణం తిరుమల రావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు భగవంతుడు విష్ణువుఅవతారంగా ద్వాపరయుగంలో జన్మించి, భక్తులనురక్షించి, దుష్టులను సంహరించాడని కురుక్షేత్రంలో ఇచ్చిన భగవద్గీత ఉపదేశం మనకు ధర్మం, కర్తవ్యము, భక్తి మార్గాన్ని చూపుతుందని " శ్రీకృష్ణుని శరణు వహిస్తే రక్షణ మనకు లభిస్తుందని అన్నారు. కమిటీ సభ్యులు రంగనాథ శర్మ, శ్రీనివాస మూర్తి,నాగరాజు,చంద్రమోహన్,శాలివాహన శర్మ, నాగభూషణం, చలపాది రాఘవేంద్ర,పోషకులు , ఆచార్య బృందం పాల్గొన్నారు.

**శ్రీకృష్ణ మందిరంలో :** పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయంలో వేణుగోపాల స్వామికి ప్రత్యేక అలంకరణలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణుడు సత్యభామల వేషధారణలో చిన్నారులు అలరించారు. శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా వేణుగోపాల స్వామిని భక్తులు విశేషంగా పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీకృష్ణుని వేషధారణలో అలరించిన చిన్నారులు : కళ్యాణదుర్గం పట్టణంలోని పలు గృహాలలో కూడా చిన్నారులకు శ్రీకృష్ణుని వేషధారణలో అలంకరించి తల్లితండ్రులు మురిసిపోయారు. మరికొందరు గోపికృష్ణల వేషధారణలో సందడి చేశారు. శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా పట్టణములో ఘనంగా వేడుకలు, పూజలు జరుపుకున్నారు.

## గడేకల్లులో వైభవంగా కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు

**-అశ్వవాహనం రథంలో కృష్ణుని విగ్రహం కొలువుదీర్చి గ్రామోత్సవం**

**-ఉత్సవంలో ప్రత్యేకాకర్షణగా చిన్నారి కృష్ణులు, గోపికమ్మలు**



గ్రామోత్సవంలో ప్రత్యేకాకర్షణగా చిన్నారి కృష్ణులు, గోపికమ్మలు

**ఉరవకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం అష్టమి శనివారం కృష్టాష్టమి పర్వదిన వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామంలోని బస్టాండ్ సమీపంలోగల కృష్ణుని ఆలయంలో తెల్లవారుజామున స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, అలంకరణ, విశేష పూజలు కొనసాగగా గ్రామం నుండే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో ఆచార్యులు జయతీర్థ, సుదీప్ కృష్ణ జన్మాష్టమి గూర్చి భక్తులకు వివరించారు. సాయంత్రం కృష్ణ భగవానునికి విగ్రహాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేసిన బంగారువర్ణ అశ్వవాహన రథంలో కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించి భీమలింగేశ్వరస్వామి ఆలయం వరకు వెళ్లి అక్కడ పూజల అనంతరం ఉత్సవాన్ని కొనసాగించారు. గ్రామోత్సవంలో హారతి కళశాలతో మహిళలు, బాలికలు ముందు నడవగా చిన్నారి కృష్ణులు, గోపికమ్మలు ప్రత్యేకాకర్షణగా నిలిచారు.

## వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్సవం

**హిందూపురం ఆగస్టు 16 ప్రభాతవార్త**



రథోత్సవం దృశ్యం



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పట్టణంలోని చిన్న మార్కెట్ సర్కిల్లో వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో బ్రహ్మ రథోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణతులాభారం, కళ్యాణోత్సవం తదుపరి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రథోత్సవం ప్రారంభమైంది. దేవేరులతో కూడిన శ్రీవారి ఉత్సవమూర్తులను గోవింద నామాస్మరణ చేస్తూ పల్లకిపై తీసుకొచ్చి రథం పై ప్రతిష్ట చేశారు. తదుపరి ప్రజలు భక్తిశ్రద్ధల మధ్య రథాన్ని ముందుకు లాగారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఈ వేడుకల్లో దేవాదాయ శాఖ ఈవో నరసింహారాజు, శంకర్, ఆలయ శాశ్వత ట్రస్టీ నందకిషోర్ కుటుంబ సభ్యులతో పాటు మున్సిపల్ చైర్మన్ రమేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు జేపీకే రాము, దుర్గా నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## సిరివరంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

**-సూపర్ సిక్స్ పథకాలపై ముఖ్యమంత్రిపై దీపిక విమర్శ**



దీపికను సన్మానిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండలంలోని సిరివరం, మైదుగోళం పంచాయితీ గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైకాపా మండల కన్వీనర్ సయ్యద్‌నిసార్ అహమ్మద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ దీపిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కరపత్రాలను



కరపత్రాలను అందచేస్తున్న దీపిక

విడుదల చేశారు. అనంతరం వారు ఇంటింటా కరపత్రాలను పంచుతూ బాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చి ఏడాది పూర్తయిందన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను సంపూర్ణంగా అమలు చేయలేకపోతున్నారన్నారు. చంద్రబాబును నమ్మి ఓటు వేసిన ప్రజలను కూడా చంద్రబాబు మోసం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు ఓటు వేసిన ప్రజలు నేడు పశ్చాత్తాప పడుతున్నట్లు దీపిక వెల్లడించారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆమె పేర్కొన్నారు. అనంతరం మైదుగోళం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రభాకర్‌గౌడ్, అంజినప్ప, సైఫుల్ల, ఫక్రుద్దీన్, శీనప్ప, మూర్తి, రామమూర్తి, నాగరాజు, నరసింహమూర్తి, మద్దిలేటితో పాటు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**చిలమత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండలంలోని వెంకటాపు రం గ్రామానికి చెందిన సుజాత(28) అనే వివాహిత శుక్రవారం రాత్రి వెంకటాపు రం సమీపంలోని క్వారీ గుంతలోకి దూకి ఆత్మహత్య చేసుకొంది. శనివారం స్థాని కులు నీటిలో తేలియాడుతు న్న శవాన్ని చూసి పోలీసు లకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి వెంకటాపురం గ్రామానికి చెందిన సుజాతగా గుర్తించారు. భర్త నంజుడప్ప తాగుడుకు బానిసై తరుచూ వేధింపులకు గురిచేస్తుండటంతో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



క్వారీ గుంతలో పడి ఆత్మహత్య చేసుకున్న మహిళ

**డెత్‌స్పాట్‌గా మారిన క్వారీగుంత :** మండలంలోని వెంకటాపురం గ్రామంలోని క్వారీగుంత డెత్ స్పాట్‌గా మారింది. ఈ గుంతలో బట్టలు ఉతకడానికి వెళ్లి, ఈతకొట్టడానికి దిగి, అలాగే ఆత్మహత్యలకు ప్రయత్నిస్తూ ఇప్పటివరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల ఓ యువకుడు ఈత కొడుతూ మృతిచెందినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇంకా ప్రాణనష్టం జరగకముందే ఈ ప్రమాదకర గుంతను మూసివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ప్రమాదకర క్వారీ గుంతలను మూసివేసేవిధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**బెళుగుప్ప, ఆగస్టు 16 ప్రభాతవార్త**



శ్రీకృష్ణుని విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న భక్తాదులు

బెలుగుప్ప మండల కేంద్రంలోని శ్రీఎరితాత దేవాలయంలో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులందరికీ పంచామృతంను అందజేశారు. అందులో భాగంగా ఎలగలవంక, గుండ్లపల్లి, రామసాగ్రం, అంకంపల్లి గ్రామాల్లో సైతం గొల్లకులస్తులు ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, విశ్రాంత ఉపాధ్యాయుడు పరతన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి**



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న మంత్రి సత్య కుమార్ సతీమణి త్రివేణి

**తాడిమర్రి ఆగస్టు 16 (ప్రభాతవార్త)**

నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే మంత్రి సత్య కుమార్ యాదవ్ లక్ష్యమని ఆయన సతీమణి త్రివేణి తెలిపారు. శనివారం మండల పరిధిలోని పిన్నదరి గ్రామంలో పర్యటించిన ఆమె గ్రామ ప్రజల కోసం స్వచ్ఛమైన నీటిని అందించేందుకు హిందుస్థాన్ కోకో కోల బేవరేజస్ సంస్థ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి, కుమారుడు రిషి అద్వానీ లకు స్థానిక కూటమి నాయకులు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిన్నదరి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నిలిపేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని అందులో భాగంగానే గ్రామాన్ని మోడల్ విలేజ్ గా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, గొంగటి రమేష్, ప్రధాన కార్యదర్శి ఆర్వేటి ఆనంద్ పిన్నదరి మాజీ సర్పంచ్ విశ్వనాథ్ , ఉమ్మడి అనంతపురం జిల్లాసర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, మాజీ ఎంపీటీసీ ఆకులేటి అశ్వర్థ నారాయణ,ఏటుకూరి నాయుడు. నాగేంద్ర, వీర రాఘవ, కాటమయ్య, చిన్న పార్థ, నాగరాజు, పెద్దన్న, నరేష్, మోదుగులకుంట సదాశివ, సీనయ్య, నారాయణస్వామి, షేక్షావలి, తోపాటు ఎత్తున పెద్ద ఎత్తున కూటమి నాయకుడు హాజరయ్యారు.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం

**ఉరవకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త**



లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిళం లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ అష్టమి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. క్షేత్రం నుండి నీరు పారుతుండటంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని నీటి జలపాతాల అందాలను తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణి ఆత్మహత్య కేసులో భర్త, అత్తమామల అరెస్టు

**కళ్యాణదుర్గం, ఆగస్టు 16 ప్రభాతవార్త :**



శ్రావణి ఆత్మహత్య కేసులో నిందితులను అరెస్టు చేసిన దృశ్యం

అత్తారింటి వేధింపులు తాళలేక పోలీసులచే సరైన న్యాయం జరగలేదని వాయిస్ మెసేజ్ రికార్డు చేసి ఆత్మహత్యకు పాల్పడిన శ్రావణి కేసులో నిందితులు అరెస్ట్ అయ్యారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఈ కేసు పై ప్రత్యేక విచారణ చేపట్టాలని గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్ కు ఆదేశాలు జారీ చేయడంతో 24 గంటల్లో శ్రావణి ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టారు. అదనపు కట్నం కోసం వేధించిన భర్త శ్రీనివాసులు, అత్తమామలు శివప్ప, కరియమ్మలను అరెస్టు చేశారు. వీరిపై క్రైమ్ నంబర్ 147/2025 , యు/ఎస్, 85, 80 రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ సెక్షన్ లు నమోదు చేసినట్లు ఇంచార్జ్ డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసినట్లుగా ఫోటో తీసి మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పట్టణ సిఐ యువరాజ్ ఎస్సై స్వరూపిణి పాల్గొన్నారు.

## గుత్తి ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఘన సన్మానం

**గుత్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త**



ట్రాన్స్‌కో ఈఈని సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి డివిజన్ ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభపిళ్లైను శనివారం సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఏపిఎస్‌పిడిసిఎల్ కంపెనీ స్థాయిలో ఉత్తమ డివిజన్‌గా గుత్తి ఎంపిక కావటంతో ఆయనకు తిరుపతిలో సిఎండి సంతోషరావు చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది, సంస్థ కార్మికులు ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఆయన కృషి వల్ల డివిజన్‌కు రాష్ట్రస్థాయిలో పేరు వచ్చిందని వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా సేవ పథకాలను పొందిన సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్లు సాయిశంకర్, నాగేంద్ర, ఏఈలు మధుసూదన్‌రావు, రామానుజన్‌రెడ్డి, అకౌంట్స్ అధికారి సత్యనారాయణ, లైఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## చివరి శ్రావణశనివారం పురస్కరించుకుని ఘనంగా వేడుకలు

**అగళి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండలపరిధిలోని ఇరిగేపల్లిగ్రామంలో వెలిసినశణేశ్వరస్వామి దేవాలయంలో చివరిశనివారంను పురస్కరించుకుని స్వామివారి మూలవిరాట్‌ను అభిషేకాలునిర్వహించి అలంకరించారు. ఈసందర్భంగా గ్రామస్తులంతా ప్రత్యేకంగా మహిళలు హారతులను పట్టారు. మహా మంగళహారతి అనంతరం గ్రామస్తులకు అరెసేవే పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

03ATP16_03ATP16.qxd 16-08-2025 PM 11:08 Page 1



## రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మెన్ గడుపూటి నారాయణస్వామికు సన్మానం



రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మెన్ నారాయణస్వామిని సత్కరిస్తున్న తెదేపా నాయకులు

**ఆత్మకూరు ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర వికలాంగుల,వృద్ధపౌరుల సహాయ చైర్మెన్‌గా ఎన్నికైన గడుపూటి నారాయణస్వామిని ఆత్మకూరు మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి,మాజీ బి,సి సెల్ ఉపాధ్యక్షుడు మండల అక్కులన్న,నియోజకవర్గ వాల్మీకీ సాధికార కమిటీ సభ్యుల చైర్మెన్ కందుల ఓబుళపతి,పార్టీ నాయకులు ఆధ్వర్యంలో రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మెన్ నారాయణస్వామిను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి నరసింహచౌదరి,యూనిట్ ఇంఛార్జ్ గుజ్జుల వెంకటేసు,సింగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సాకే రామకృష్ణ,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాజారమేష్, నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యుడు మంగళి ఆనంద్, రామదాసు, గుజ్జుల రవి,వెంకటేసు,మాధవరెడ్డి,సుధాకర్‌రెడ్డి,తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేమో 57ను వర్తింపజేయాలి

**- డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి**



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ఆధారంగా డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని రాష్ట్ర కన్వీనర్ కే.మధు ప్రసాద్ డిమాండ్ చేశారు. మెమో 57 అమలు పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిస్తూ ఈనెల 25న విజయవాడలో చేపట్టే రాష్ట్రస్థాయి మహాధర్నాకు ఉపాధ్యాయులంతా తరలిరావాలని పిలుపునిస్తూ ఇందుకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు అనగా సెప్టెంబర్ 1, 2004 ముందే ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తై ప్రభుత్వ విధానాల వలన పోస్టింగ్ ఆలస్యమైన ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారుతి ప్రసాద్, నాగ భూషణ, సాయినాథ్ రెడ్డి, వరదరాజులు, ఎర్రిస్వామి, సుదర్శన్ రెడ్డి, రామక్రిష్ణ, రాజేష్, ఆది, నాగేంద్ర, రఘుపతి, రాము, కుళ్ళయప్ప తదితర ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**సురేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో..**

## గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



గౌతులచ్చన్న జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

గౌడ ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సురేంద్ర కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ గౌతు లచ్చన్న ఆగస్టు 16, 1909 సంవత్సరంలో బారువా గ్రామం, సోంపేట మండలం, శ్రీకాకుళం జిల్లాలో జన్మించారని, లచ్చన్న, వివి గిరి, నేతాజీ సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ తదితర అనేక మంది జాతీయ నాయకులతో కలిసి భారతదేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, లక్ష్మీనారాయణ, అనిల్, విద్యార్థి విభాగం అధ్యక్షులు కేశవ గౌడ్, యువజన నాయకులు మనోజ్ కుమార్, కోటే రామాంజి, గౌడ సంఘం నాయకులు నాయనపల్లి రాజు, నాగేశ్వరరావు, రఘురామయ్య, ఈశ్వరయ్య, రామ్మోహన్ గౌడ్, లక్ష్మీనారాయణ, నక్కల చంద్ర, ఏపీఎస్ రమేష్, సూరి, మల్లికార్జున, నారాయణస్వామి, శంకరప్ప, గురుమూర్తి, శివానంద గౌడ్, వరును, శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడానికి వస్తున్న భక్తులు

**శింగనమల, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద ప్రత్యేకంగా శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు స్వామివారి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు స్లోకాలు, కృష్ణ, కుచేలుడు స్నేహం గురించి అర్చకులు భక్తులకు వివరించారు. ధర్మసంస్థాపన కోసం ఆయన సాగించిన లీలలు అనేకమని కృష్ణాష్టమి సందర్భంగా ఆయన చూపిన ధర్మ మార్గంలో నడవడానికి అందరూ ముందుకు రావాలన్నారు. వచ్చిన భక్తాదులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ గావించారు. అనంతరం సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో రామస్వామి దేవాలయం నుంచి గ్రామంలోని పుర వీధుల గుండా బాణా సంచాలు కాలుస్తూ శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో భక్తులకు కనువిందు చేశారు.

## కరుట్లపల్లిలో విరబూసిన బ్రహ్మ కమలం



**కూడేరు, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండలంలోని కరుట్లపల్లి గ్రామంలో కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగి అయిన ఎస్.ధనుంజయ, జ్యోత్స్న వారి ఇంట్లో శుక్రవారం రాత్రి బ్రహ్మకమలం విరబూసింది. దీంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు బ్రహ్మ కమలాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఏడాదికి ఒకసారి మాత్రమే పూలు వికసించి కొన్ని గంటల వ్యవధిలోనే ముడుచుకుంటాయని ధనుంజయ అన్నారు. పూలను శివాలయంలో సమర్పిస్తామని వారు తెలిపారు.

## ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా బాధ్యతలు వహించాలి

**ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్కు బాధ్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే**



ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ కు బాధ్యతలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 16 ప్రభాతవార్త**

రాష్ట్ర సగర, ఉప్పర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన వెంకటరమణ , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన ఆంజనేయులు అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎమ్మెల్యే దగ్గుపాటి ని మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించి సత్కరించారు. ప్రభుత్వానికి, పార్టీకి మంచి పేరు వచ్చేలా పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## అభాగ్య యువతకు ఆర్థిక చేయూత



స్వచ్ఛంద సంస్థ సభ్యుల చేతుల మీదుగా నగదు అందజేత

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఒకరి వెంట ఒకరు తనువు చాలించిన తల్లిదండ్రులు బిడ్డలను అనాథలను, అభాగ్యులను చేసి వెళ్లగా ఓ దాత ఆ అభాగ్య యువతకు శనివారం చేయూతనందిచారు. యాడికిలోని కమలపాడు రోడ్డులో మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్న బొర్రా మహానందరెడ్డి అనారోగ్యంతోనూ, ఆయన భార్య బలవన్మరణంతోనూ మృతి చెందడంతో వారి పిల్లలిద్దరూ పెద్ద దిక్కును కోల్పోయి అనాథలుగా మిగిలారు. వీరి కుమార్తె లిఖితారెడ్డి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో 36,492వ ర్యాంకు సాధించడంతో కర్నూలులోని అశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత ప్రవేశం లభించింది. అయితే వసతి గృహ ఖర్చులు, ప్రయోగశాల, గ్రంధాలయ, ప్లేస్‌మెంట్ శిక్షణ తదితర రుసుములు కూడా చెల్లించలేని పరిస్థితి. ఈ విషయాన్ని మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ సభ్యులు, బంధువులు రాయలచెరువుకు చెందిన సీవీ రమణారెడ్డి దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రతిభగల పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో ముందుంటున్న ఆయన లిఖితారెడ్డి వసతి గృహ ఖర్చులు చెల్లించడానికి ముందుకు వచ్చారు. అందులో భాగంగా శనివారం మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా రూ. 50 వేలు నగదును ఆ విద్యార్థినికి అందించారు. మిగిలిన మొత్తాన్ని రెండో విడతలో చెల్లిస్తానని ఆయన హామీనివ్వడంతో ఆ విద్యార్థిని అమ్మమ్మ, మేనమామ, బంధువు బాలిరెడ్డి. స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు సీవీ రమణారెడ్డి ఉదారత పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ముచ్చటగా మూడోసారి ఉత్తమ లైన్‌మెన్ అవార్డు

**యాడికి(తాడిపత్రి),ఆగస్టు 16, ప్రభాతవార్త**



డీఈఈ నుంచి అవార్డు అందుకుంటున్న వెంకటనారాయణ

గుత్తి డివిజన్ యాడికి ఆపరేషన్ సెక్షన్‌లో రాయలచెరువు విద్యుత్తు లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆదిగౌని వెంకటనారాయణకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మూడోసారి ఉత్తమ లైన్‌మెన్ అవార్డు దక్కింది. గుత్తి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పద్మనాభ పిళ్లై చేతుల మీదుగా శనివారం గుత్తిలో ఈ అవార్డును ఆయన అందుకున్నారు. పారిశ్రామిక, గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్తు సర్వీసుల నుంచి అత్యధిక రెవెన్యూ వస్తున్న రాయలచెరువులో విద్యుత్తు సేవలతో పాటు నెలసరి రెవెన్యూ వసూలు చేయడంలోనూ వెంకటనారాయణ ముందంజలో ఉంటున్నందున ఆయనకు మూడోసారి ఈ అవార్డు దక్కిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు షీల్డ్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. తమ యాడికి సెక్షన్ పరిధిలో వెంకటనారాయణతో పాటు లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్, గ్రేట్-2 జేఎల్ఎమ్ విజయకుమార్, ఔట్ సోర్సింగ్ పోల్‌టుపోల్ అన్సర్లకు కూడా స్వాతంత్ర్య దినోత్సవ అవార్డులు దక్కడం పట్ల ఏఈ విజయుడు హర్షం వ్యక్తం చేశారు. వెంకటనారాయణకు మూడు సార్లు ఉత్తమ లైన్‌మెన్ అవార్డు దక్కడం పట్ల రామరాజుపల్లికి చెందిన రేణుకా యల్లమ్మ అభివృద్ధి కమిటీ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు.

## జీతాలు రాక...ఉద్యోగులు విలవిల..!

మొదటి పేజీ తరువాయి...

ఫైనాన్స్ నుండి ఎండీకి నిధులు మంజూరు చేస్తారు. అక్కడ నుండి ఈడీకి మంజూరు చేస్తారు. ఈడీ జీతాలు మంజూరుకు బిల్లులు ట్రెజరీకి పంపిస్తారు. అలా ఉద్యోగుల ఖాతాల్లో ప్రతి నెల జీతాలు మంజూరు అవుతున్నాయి. అయితే గత కొన్ని నెలలుగా ఈడీ కార్యాలయానికి నిధులు మంజూరు కాలేదు. దీంతో జనవరి నుండి జూలై వరకు ఏడు నెలలు జీతాలు మంజూరు కాలేదు. అదే విధంగా పక్కనే ఉన్న ఏపీఈడబ్ల్యూఐడీసీ కార్యాలయంలో ఈఈ, డీఈ, ఏఈలు, ఇతర ఉద్యోగులు మొత్తం దాదాపు 15 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ కార్యాలయం ద్వారా ప్రభుత్వ భవనాల నిర్మాణాలు జరగుతుంటాయి. అలా జరిగిన నిర్మాణాల్లో రూ.లక్షకు ఐదు శాతం కమిషనర్ జీతాలకు చెల్లిస్తారు. అలా వివిధ రకాల పనుల బిల్లులు దాదాపు రూ.20 కోట్లు పెండింగ్ ఉండటం వలన ఉద్యోగులకు ఏప్రిల్ నుండి జూలై వరకు నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయి. మరో రెండు వారాల్లో ఆగస్టు నెల కూడా పూర్తి కానుంది. దీంతో ఉద్యోగులు కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే నెల జీతాలు వస్తాయనే ఆశతో వడ్డీలకు అప్పులు తెచ్చుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. నెలలు తరబడి జీతాలు రాకపోవడంతో ఉద్యోగులు ఆయా శాఖల ఉన్నతాధికారులను కలిసి అడుగుతున్నారు. ఉన్నతాధికారులు మాత్రం అదిగో ఇదిగో అంటూ దాటవేస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు...రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ఎస్సీ కార్పొరేషన్, ఏపీఈడబ్ల్యూఐడీసీ కార్యాలయాల్లోని ఉద్యోగులకు వుంది. కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి తమకు పెండింగ్ ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఆ రెండు శాఖల ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై రాష్ట్ర ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందిస్తారన్నది వేచి చూద్దాం.

### ఏడు నెలలు జీతాలు రాలేదు : ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముకుద

ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరికీ ఈ ఎడాది జనవరి నుండి జూలై వరకు ఏడు నెలల పాటు జీతాలు రాలేదన్న మాట వాస్తవమే. జీతాలు రాక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. త్వరలోనే బడ్జెట్ మంజూరు అవుతుంది. అప్పుడు వెంటనే పెండింగ్ ఉన్న అన్ని నెలల జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటాం.

### నాలుగు నెలలుగా జీతాలు రాలేదు
### ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ కె.నాగిరెడ్డి

ఏపీఈడబ్ల్యూఐడీసీ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న దాదాపు 15 మంది అధికారులు, ఉద్యోగులకు ఈ ఎడాది ఏప్రిల్ నెల నుండి జూలై వరకు జీతాలు రాలేదన్న మాట వాస్తవమే. ఈ విషయం ఉన్నతాధికారులకు కూడా తెలుసు. త్వరలోనే జీతాలు మంజూరు అవుతాయి.

## కూటమి ప్రభుత్వంపై వైసిపి విమర్శలు తగవు

**- టిడిపి నాయకుల ఆగ్రహం**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**యల్లనూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంపై వైసిపి విమర్శలు తగవని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ మండలంలో వైసిపి వారు రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అన్ని అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని విమర్శించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అన్ని అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అందరికి డబ్బులు జమయ్యాయన్నారు. అలాగే ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందచేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీలను అమలుచేస్తూ వస్తున్నా వైసిపి వారు మాత్రం కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, సదాశివారెడ్డి, రామకృష్ణారెడ్డి చంద్రశేఖర్‌నాయుడు, దొడ్లో సుబ్బారాయుడు, దొడ్లో హనుమయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు గ్రామాల్లో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**యల్లనూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండలంలోని గొడ్డుమర్రి, లక్షుంపల్లి, సింగవరం, కల్లూరు, కొత్తపల్లిలో శనివారం వైకాపా మండల కన్వీనర్ శివశంకర్ ఆధ్వర్యంలో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో విష్ణునారాయణ, గొడ్డుమార్రి ఈశ్వర్‌రెడ్డి, రామాంజనేయులు, లక్షుంపల్లి మల్లారెడ్డి, సింగవరం చంద్రశేఖర్‌నాయుడు, జమల్, షెక్షావలి, కుళ్లాయప్ప, బాలనరసింహులు, కండికపుల సూరి, నాగరంగయ్య, కల్లూరు ప్రతాప్‌రెడ్డి, ఆయా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకుంఠ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు

**నంబులపూలకుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త**



శ్రీకృష్ణాష్టమి పండగ రోజున వైకుంఠ నారాయణస్వామి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం నడిమి బొడ్డున ఉన్న కొండ వద్ద వెలిసిన వైకుంఠ నారాయణస్వామికి నూతనంగా నిర్మించబోతున్న దేవాలయం వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని అర్చకులు వివిధ రకాల పూలతో శోభాయ మానంగా అలంకరిం చారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఎన్‌పి కుంట ప్రజలకి వైకుంఠ నారాయణుడు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మండల ప్రజల సుఖసంతోషాలతో,ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐకాన్ అవార్డుకు కానిస్టేబుల్‌ఎంపిక



పురాతన నాణెములతో విష్ణుభగవాన్




**యాడికి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

యాడికి పోలీస్‌స్టేషన్‌లో ఒకవైపు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మరోవైపు పురాతన నాణెముల సేకరణలో విశేషమైన ప్రతిభను కనబరచిన విష్ణు భగవాన్ సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డుకు ఎంపికైనట్లు శనివారం ఉన్నతాధికారులు తెలిపారు. భారతీయ చారిత్రక నాణెములను సేకరించి వాటిని విజ్ఞానం నిమిత్తం వివిధ ప్రాంతాల్లో ఉచిత ప్రదర్శనలు నిర్వహించినందుకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్‌రాజ్‌కు చెందిన జీవన్ జాగృతి ఆర్గనైజేషన్ సంఘం, పుర ప్రజలు, విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞానం నిమిత్తం వివిధ పాఠశాలలు, కళాశాలల్లో నాణెముల ప్రదర్శనలు నిర్వహించి అందరిని చైతన్య పరిచినందుకు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డు 2025కు ఎంపిక చేసినట్లు ఉన్నతాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో మొదటి సారిగా అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా వుందనీ ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో 14, అంతర్జాతీయ స్థాయిలో 2 సార్లు పురాతన నాణెముల ప్రదర్శనలో అవార్డులను అందుకున్నట్లు, ఇందుకు సహకారాన్ని అందించిన కుటుంబ సభ్యులకు, ఉన్నతాధికారులకు, సహ ఉద్యోగులకు విష్ణు భగవాన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల ఉన్నతాధికారులు సమాజ సేవా తత్పరులు, ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## 610 గ్రాముల గంజాయి స్వాధీనం

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని చుక్కలూరు రోడ్డు క్రాస్ వద్ద నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన శేషాద్రి అనే మైనర్ బాలుడు అనుమానాస్పదంగా మోటార్ సైకిల్‌పై వెళుతుండగా మోటార్ సైకిల్ ఆపి తనిఖీ చేయగా అతని వద్ద నుండి 610 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ శివగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. 16 సంవత్సరాల మైనర్ బాలుడు కావడంతో జువైల్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ →



## మహిళలకు ఉచిత బస్సు అమలుపై సంబరాలు



ఎమ్మెల్యే పరిటాల సునీత చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

**అనంతపురం రూరల్, ఆగస్ట్ 16 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో మహిళలకుఉచిత బస్సు ప్రయాణంఅమలుపై సంబరాలునిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు డ్వాక్రా సంఘాల మహిళలు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ప్రియతమ నేత రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. పథకం అమలుపట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తపరుస్తున్న మాజీ జడ్పీటీసీ మేకల వేణుగోపాల్.

## స్వయంభు వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**అనంతపురం రూరల్, ఆగస్ట్ 16 ప్రభాతవార్త**



ఆలయ పూజారికి జీతం అందజేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం, చిన్నంపల్లిగ్రామపంచాయతీలోని స్వయంభు వెంకటేశ్వర స్వామి కి శ్రీకృష్ణ జన్మాష్టం సందర్భం గా అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామంలో పురాతన వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వేంకటేశ్వర స్వామి వారికి 120వ శని వారం అభిషేకం తరువాత అలంకరణ చేయించిన వారు కళ్యాణ్ దుర్గం రోడ్ పాపంపేట అనంతపురం నుంచి ఎన్ టీ అనిల్ కుమార్ వారి సతీమణి రాగుల శశిమరియు వారు కుటుంబ సభ్యుల ఎప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రజలు స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం పూజారి విజయ్ యాదవ్‌కి ఆగస్టు నేల జీతం 8000 రూపాయలు చిన్నంపల్లి పంచాయతీలో గల అచ్యుతానంద ఆశ్రమం స్వామి వారు అందజేశారు.

## వికలాంగుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



నారాయణస్వామి ఉత్సవం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, ఆగస్ట్ 16 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల అభివృద్ధిలో కార్పొరేషన్ చైర్మన్గాఎన్నికైన నారాయణస్వామి అన్నగారు కలిసి శాలవ బొకే సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది కార్యక్రమంలో అనంతపురం రూరల్ మండలం క్లస్టర్ఇంచార్జ్ మురళీమోహన్,మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి నాయుడు, మండల రాము, గంజి అజయ్ ,అల్లు జయప్రకాష్ ,తెలుగు యువత నాయకులు మద్దినేని కృష్ణ ,భరత్ నవీన్, పాల్గొన్నారు.

## కనుములో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పల్లె చంద్రశేఖర్‌రెడ్డి

**నల్లచెరువు ఆగస్టు 16 ప్రభతవార్త**

మండల పరిధిలోని ఓరువాయి గ్రామపంచాయతీ కనుమలో వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానము నందు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కనుమలు ఆంజనేయ స్వామికి నాల్గవ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం గంగాజల స్నానాలు. గంధం కుంకుమ సింధూర అభిషేకాలు. తమలపాకులతో ఆకు పూజలు నిర్వహించి భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమనికి సహకరించిన దాతలు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ పల్లె చంద్రశేఖర్ రెడ్డి అన్నదాన కార్యక్రమానికి సహకరించినారు. ఈ సందర్భంగా పల్లె చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఓరువాయి గ్రామంలో కనుమలో ఆంజనేయ స్వామి దేవస్థానం కొండల మధ్యలో ఆహ్లాదకరమైన వాతావరణం పచ్చని చెట్లు మధ్య పురాతన దేవాలయం సత్యమైన దేవుడు శ్రీ కనుమ లో ఆంజనేయస్వామి వెలసి ఉన్నాడని గుడి అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు దాతలు సహకారంతో అధు నాతన రూపు రేఖలతో నిర్మించ బడినదని వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశారని దాతలు ముందుకొచ్చి గుడి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో కె రామ్మోహన్. బి కిష్టప్ప. బి నరసింహారెడ్డి. రమణారెడ్డి. గోవింద్ రెడ్డి. పల్లెమధుసూదన్ రెడ్డి. ప్రహ్లాద రెడ్డి. కదిరి సాని రవి కుమార్. వెంకటరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జెవివి జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

గుత్తిలో నేడు జరుగు జన విజ్ఞాన వేదిక 18వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నగర అధ్యక్ష,కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, తిరుపాల్ తెలియజేశారు. గుత్తి పట్టణంలోని పద్మవాణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జరుగుతున్న ఈ మహాసభకు మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు రంగన్నతో పాటు గేట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ వి.కె.పద్మ హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత జిల్లా మహాసభ నుండి ఇప్పటివరకు జెవివి అభివృద్ధికి చేపట్టినటువంటి కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను, నిర్ణయించుకోవడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లా నలుమూలల నుండి ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

04ATP13_04ATP13.qxd 16-08-2025 PM 10:58 Page 1



# జగద్గురు శ్రీకృష్ణుని బోధనలు సదా మార్గదర్శకాలు

## కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే కాలవ



కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**రాయదుర్గం ఆగస్టు 16 ప్రభాతవార్త**

గీతాసారం సదా అనుసరణీయమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ శనివారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయకమిటీసభ్యులు ఆయనకు సాధనస్వాగతంపలికారు. స్వామివారి ఉత్సవవిగ్రహాలను ఈసందర్భంగా ఊరేగించారు. రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణుడి బోధనల సారాన్ని ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలన్నారు. ధర్మ సంస్థాపన కోసం ఆయన సాగించిన లీలలు అనేకమన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆయన చూపిన ధర్మమార్గంలో నడవడానికి అందరూ ముందుకు రావాలన్నారు. మురుడి అంజన్నకు ప్రత్యేక పూజలు శ్రావణ మాసం నాలుగో శనివారం సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మురడి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. కాలవన్నకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బళ్ళారి గాదిలింగప్ప ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# బడుగు వర్గాల పోరాటయోధుడు గౌతు లచ్చన్న -మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె తదితరులు

**పుట్టపర్తి టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త**

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న బడుగు వర్గాల పోరాటయోధుడు అని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారి 116 వ జయంతోత్సవాల సందర్భంగా మాజీ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి పల్లె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే బిరుదు పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న అన్నారు. సాహసానికి కార్యదక్షతకు మెచ్చిన ప్రజలే ఈ సర్దార్ అనే బిరుదును లచ్చన్నకు ఇచ్చారని గుర్తు చేశారు. తాడిత పీడిత ప్రజల అభ్యున్నతి కోసం ఆయన జీవితకాలం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ప్రజల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోతారన్నారు .నేటి యువతరానికి గౌతు లచ్చన్న జీవితం ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతిని కలిసిన అనంతపురం జిల్లా యువకుడు బిసాతి భరత్



రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బిసాటి భరత్

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త** జిల్లాకు చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత, యువ నాయకుడు బిసాతి భరత్, ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుని " వన్ నేషన్ వన్ ఎలెక్షన్ " భావనపై చర్చించారు. ఈ అంశంపై ప్రచారం చేయడానికి భారతదేశ యువ ప్రతిభావంతులచే ఏర్పాటు చేయబడిన " సంవిధాన్ సపోర్ట్ గ్రూప్" లో కీలక సభ్యుడిగా బిసాతి భరత్ ఉన్నారు. బిసాటి భరత్‌తో పాటు జాతీయ యువజన, ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీతలైన శివకుమార్, మధీష్ పారీఖ్, సిమర్దీప్ సియాల్, రోహిత్, పల్లబ్ బిశ్వాస్, నిహారిక, శ్రుస్తి, మంటూ కుమార్‌లు రాష్ట్రపతిని కలిసి, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే అభిప్రాయంతో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. సంవిధాన్ సపోర్ట్ గ్రూప్ ఈ ఉద్యమాన్ని బలపరచేందుకు ఇప్పటివరకు 320 మందికిపైగా పార్లమెంట్ సభ్యులను కలిసింది. లక్షలాది మంది యువతతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ఒక రోజు నిరాహార దీక్ష చేసింది. 2000 మందికిపైగా యువతతో భారత పార్లమెంటు వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపట్టారు. అంతేకాకుండా జాతీయ యువజన పురస్కార గ్రహీతలు, ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీతల నుంచి 112 మంది సంతకాలు చేసిన అభ్యర్థన పత్రాలను రాష్ట్రపతికి అందించారు. ఈ సమావేశంలో బిసాతి భరత్ " వన్ నేషన్ వన్ ఎలెక్షన్ " ప్రాధాన్యతను రాష్ట్రపతికి వివరించారు. ఇది పాలనలో నిష్క్రియతను తగ్గించి, ఎన్నికల ఖర్చులను తగ్గించి, మద్యపాన, మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు నల్లధనం ప్రవాహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు. రాజకీయ నాయకులు ప్రచారానికి ఖర్చు చేసే సమయం తగ్గి, ఓటర్ల అలసట తగ్గి, పరిపాలన వ్యవస్థ బలపడుతుందని చెప్పారు. దీనివల్ల ఆర్థిక వ్యవస్థ కూడా బలపడే అవకాశముందని పేర్కొన్నారు. వీర చేసిన కృషిని రాష్ట్రపతి ప్రశంసిస్తూ, వారి విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించారు. "సంవిధాన్ సపోర్ట్ గ్రూప్" యువత చూపిన నిబద్ధతను ప్రశంసించారు.

# ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని సన్మానిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

**శింగనమల, ఆగస్టు 16 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని గుత్తిరోడ్డు వద్ద ఏర్పాటు చేసిన నూతన సిద్దార్థ ఆసుపత్రి, దివాన్స్ ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంబోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌నాయక్‌కు, డాక్టర్ హిమజకు ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర స్వచ్ఛ పురస్కార అవార్డు అందుకున్న గొట్లూరు గ్రామ సర్పంచ్...!



కేంద్ర మంత్రి ద్వారా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ పిట్టా నరసమ్మ

**ధర్మవరం రూరల్ ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గొట్లూరు గ్రామ సర్పంచ్ పిట్టా నరసమ్మ కేంద్ర స్వచ్ఛ పురస్కార అవార్డు ను కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్ర శకావత్ నుంచి స్వచ్ఛ పురస్కారమును అందుకున్నారు. గ్రామంలో మలవిసర్జనరహిత గ్రామంగా తీర్చిదిద్దినందుకు కేంద్ర ప్రభుత్వం నరసమ్మను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగింది.

గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు 100 శాతము మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన 79వ స్వాతంత్ర వేడుకలకు ఆహ్వానంలో భాగంగా ఈ పురస్కారం అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్, సచివాలయ ఉద్యోగులు, గ్రామప్రజలు, స్వచ్ఛందసేవా సంస్థలు, వివిధ ప్రభుత్వ అధికారులు సర్పంచ్ నరసమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

కదిరి పట్టణంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో అలరించారు. ఉట్టికొట్టి కన్నుల పండువగా గావించారు. శ్రీకృష్ణ లీలలు, అభినయ గేయాలను ప్రదర్శించి భక్తి భావాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూజల్లో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ.. శ్రీకృష్ణాష్టమి విశిష్టతను వివరిస్తూ కృష్ణ అంటే మన కష్టాలు తీరుతాయని అన్నారు. మహిళలు చిన్నికృష్ణుని పాదాలను ఇళ్ల ముందు వేసి కృష్ణయ్యను ఇళ్లల్లోకి ఆహ్వానిస్తారని తమ భక్తిని చాటుకుంటున్నారు. చిన్నికృష్ణయ్యలు బుజ్జిగోపికమ్మల సందడి పట్టణ వ్యాప్తంగా ఉట్టిపడుతుందన్నారు. అనంతరం స్వామివారిని పట్టణంలో ఊరేగించారు. భక్తులు స్వామివారి దర్శనానికి విశేషంగా విచ్చేసి దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ప్రతి ఒక్కరికీ తీర్థప్రసాదాలను అందజేశారు.

**షిర్డిసాయి పాఠశాలలో..** పట్టణంలోని షిర్డిసాయి ఇంగ్లీష్ మీడియం




షిర్డిసాయి పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

పాఠశాలలో కరస్పాండెంట్ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు శ్రీకృష్ణుని బలరాముడు, గోపికమ్మల వేషధారణలను గావించి పలు నృత్యాలు చేశారు. రాధకృష్ణ పాటలకు పిల్లలు నృత్యాలు చేసి, వివిధ రకాల కృష్ణుని పాటలకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అలరించారు. చివరగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించి గోపికలు, తాడులాగు కృష్ణుడు ఉట్టికొట్టే కార్యక్రమం అందరిని ఆకిర్షించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యాగన్‌లలో వస్తున్న యూరియా ఏమవుతోంది

**మొదటిపేజీ తరువాయి...** వర్షాలతో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేద్దామంటే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు సరైన ప్రణాళిక చేయకుండా అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచకపోవడం వల్ల రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు తమ రోజువారి సంపాదనపై దృష్టి సారిస్తున్నారు తప్పా రైతుల పరిస్థితి పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. అదే విధంగా చంద్రబాబు పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించారు. పోలీసు యంత్రాంగం కూటమి ప్రజా ప్రతినిధుల చేతుల్లో కీలు బొమ్మగా మారడం వల్ల బాధితులకు న్యాయం జరగకపోగా వారు చెప్పిందే వేదవాక్కుగా పోలీసులు వ్యవహరిస్తుండటం వల్లే కళ్యాణదుర్గంలో వివాహిత శ్రావణి ఆత్మహత్యకు పాల్పడిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆత్మహత్యకు ముందు శ్రావణి వాయిస్ రికార్డు ద్వారా వెలివిచ్చిన ఆవేదన వింటే గుండె తరుక్కుపోతుందన్నారు. అత్తామామలు, భర్త వేదిస్తున్నారని పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే తన ఆవేదనను పట్టించుకోకుండా టిడిపి నేతలు చెప్పారంటూ వారికే పోలీసులు మద్దతుగా నిలిచారంటూ మృతురాలు శ్రావణిచ ఎప్పిన మాటాలు బాధాకరంగా ఉన్నాయన్నారు. శ్రావణి మృతికి కారకులైన వారిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఈ సందేశం ద్వారా యువతకు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. బహిరంగంగా మద్యపానం జరుగుతోందని ఎమ్మెల్యేల చేతుల్లోనే మద్యం షాపులన్నీ ఉండటం వల్ల పోలీసులు పట్టించు కోవడం లేదని, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వీటిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి ఏమైందని, ఆడ బిడ్డ నిధి ఎందుకు అమలు చేయడం లేదని, 50 ఏళ్లకే మహిళలకు పింఛన్ ఎందుకు అందించడం లేదని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలే తప్పా ఆచరణలో సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయడం లేదన్నారు.

# అనంతపురంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం..

## ఎమ్మెల్యే దగ్గుపాటి

**మొదటిపేజీ తరువాయి...** ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్‌లో అధికారికంగా ఈ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనంతపురంలో ప్రత్యే కంగా స్థలాన్ని కేటాయించమన్నారు. ఈ విగ్రహ ఏర్పాటును నా బాధ్యతగా తీసుకుంటారని స్పష్టం చేశారు. ఈడిగ కులస్తులకు మద్యం దుకాణాలు, బార్లలో 10శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో మద్యం దుకాణాలు ఎలా నిర్వహించారో ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. అలాగే కల్లు దుకాణాలకు లైసెన్స్ కావాలని కొందరు ఈడిగ కులస్తులు కోరారని.. దీనిని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈడిగ గౌడ శెట్టిబలిజ శ్రీశయన యాత కులస్తులకు సంబంధించిన ఐదు ఎకరాల స్థలం అన్యాక్రాంతం అవుతోందని తన దృష్టికి తీసుకొచ్చారని..దీనిని సంరక్షించే బాధ్యత నాది అని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈడిగ కులస్తులు నిర్ణయించిన ప్రకారం ఆ స్థలం విషయంలో ప్రభుత్వంతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. బీసీ భవన్ కు ఇప్పటికే 40 సెంట్లు కేటాయించారని.. ఇందుకు సంబంధించి త్వరలోనే ప్రకటన ఉంటుందని తెలిపారు. తన గెలుపులో ఈడిగ కులస్తుల పాత్ర ఎంతో ఉందని.. వారిని ఎప్పటికీ నేను మరువలేనని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈ డి సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర ఈడిగ సాధికారిక సభ్యులు వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, నాగభూషణం, రామకృష్ణ, నారాయణస్వామి, లాలెప్ప, గోపాల్, జగదీష్, ఈశ్వరయ్య, వెంకటేష్, నాగేశ్వరరావు, జల్లిపల్లి చంద్ర, సురేంద్ర, ఆదినారాయణ, శివకుమార్, రామ్మోహన్, రాజు, విశ్వనాథ్, మనోహర్, విజయ్, తరుణ్, శ్రీనివాస్, హేమంత్, నాగభూషణ, గంగాధర, ప్రసాద్, లక్ష్మీనారాయణ, మారుతి, సుధాకర్, హరి, వివేక్, శ్రీకాంత్, రమేష్, జయప్ప, లక్ష్మీనారాయణ, రాము, రాజేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## - హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీకృష్ణుడు విగ్రహాన్ని వుంచి గాంధీచౌక్ మీదుగా తాడిపత్రి రోడ్డులో వున్న కృష్ణ మందిరం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు 108 శీనా, పార్టీ కన్వీనర్ ఎంకె చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, న్యాయవాది సోమశేఖర్, రమేష్‌తో పాటు పెద్దసంఖ్యలో యాదవ సంఘం సభ్యులు,

# శ్రీకృష్ణుడి బోధనలు అనుసరణీయం..ఎమ్మెల్యే దగ్గుపాటి..

## అరవింద్ నగర్ లో జరిగిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి



శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుబాటి

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 16 ప్రభాతవార్త**

శ్రీకృష్ణుడి బోధనలు విశ్వమంతటికీ అనుసరణీయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అరవింద్ నగర్ లో కృష్ణ భక్తులు ఏర్పాటు చేసిన మండపాన్ని ఆయన సందర్శించారు. అక్కడ శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికత, భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమాలు చేస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేదగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలుతెలిపారు. కృష్ణుడి అవతారం ఎంతో మహోన్నతమైనదని.. అందులో నుంచి స్ఫూర్తిపొందే అంశాలు చాలా ఉన్నాయన్నారు. భక్తి, ప్రేమ, శాంతి, సత్యం, సహనం వంటి విలువలను పెంపొందించుకోవాలన్నారు. భగవద్గీతలో కృష్ణుడు బోధించిన మార్గంలో ధర్మం, కర్మ, జ్ఞానం, భక్తి ఉన్నాయన్నారు. ఇవి జీవితాన్ని మెరుగుపరచడానికి, జీవితంలో ఎదురయ్యే వివిధసమస్యలకు పరిష్కారాలను సూచిస్తాయన్నారు. ఆయన బోధనలు కేవలం మతపరమైనవి మాత్రమే కాకుండా, నైతికత, సామాజిక, వ్యక్తిగత జీవితానికి కూడా మార్గదర్శకాలుగా ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లికార్జున, ఇందిరమ్మ, చంద్రకళ, చంద్రశేఖర్, జయప్రకాష్, జస్వంత్ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణిపై వేటగాడి కన్ను...కృష్ణ జింక బలి..!!

- గోరంట్ల మండలం కరావులపల్లి తాండా వద్ద చోటు చేసుకున్న ఘటన
- సంఘటనా స్థలంలో ఒక నిందితుడు అరెస్ట్, 12 కిలోల మాంసం స్వాధీనం
- నిందితున్ని అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రనాయక్, బీట్ ఇన్‌చార్జ్ ఆఫీసర్ రామకృష్ణ
- నిందితులను రిమాండ్‌కు తరలించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తాం...బుక్కపట్నం రేంజర్ యామిని సరస్వతి



నిందితున్ని అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు



జింక మాంసాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

**గోరంట్ల, ఆగస్టు 16 ప్రభాతవార్త**

తమ విందుకు కృష్ణ జింక మాంసం అయితే రుచికరంగా వుంటుందని భావించిన ఆ వేటగాడు సమీప అటవీ ప్రాంతంలో వేటకు వెళ్లి జింకను వేటాడి తన గ్రామ చివరకు తీసుకొచ్చి కోసి ముద్దలు చేసి వంటకు సిద్ధం చేస్తున్న సమయంలో అటవీశాఖ పోలీసులకు చిక్కిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన గోరంట్ల మండలంలోని కరావులపల్లి తాండా వద్ద శనివారం చోటుచేసు కుంది. ఈ ఘటనలో జింకను కోస్తూ సంఘటనా స్థలంలో శీనానాయక్ అనే వ్యక్తి అటవీశాఖ పోలీసులకు పట్టుపడగా మరో వ్యక్తి దొమ్మెర వెంకటరమణ పరారయ్యాడని, సంఘటన స్థలంలో దాదాపు 12 కిలోల జింక మాంసం స్వాధీనం చేసుకున్నామని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రనాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామకృష్ణలు తెలిపారు. రోజురోజుకు అటవీ ప్రాంతం అంతరిస్తూ అడవిలోని వన్యప్రాణులు కనుమరుగవుతుంటే మిగిలి వున్న అరకొర వన్యప్రాణులను తమ విలాసాలకు విందులకు వేటగాళ్లు అంతమొందించడం దారుణమని వన్యప్రియులు అభిప్రాయపడుతున్నారు. అయితే శనివారం కరావులపల్లి తాండా వద్ద చోటుచేసుకున్న ఘటనలో అసలు వేటగాడు తప్పించుకొని కేవలం కూలీ డబ్బుల కోసం ఆశపడి జింకను కోసిన కూలీలు పోలీసులకు చిక్కినట్లు సమాచారం. అయితే జింకను చంపిన వేటగాడు కూలీలను ఇరికించి తప్పించుకున్నాడా లేక తప్పించబడ్డాడా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు చర్చించుకుంటు న్నారు. పట్టుబడిన నిందితులపై కేతు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు బుక్కపట్నం ఫారెస్ట్ రేంజర్ యామిని సరస్వతి తెలిపారు. ఈ సంఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి నిందితులను శిక్షిస్తామని ఆమె తెలిపారు.

# యదేచ్ఛగా వేప విత్తనాల అక్రమ వ్యాపారం

## - అనుమతులు లేకున్నా జోరుగా జీరో వ్యాపారం - ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యాపారి - తూకాల్లో మోసాలు పట్టించుకోని అధికారులు



వేప విత్తనాలను నిల్వ ఉంచిన దృశ్యం

**గుడిబండ ఆగష్టు 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యాపారి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా వేప విత్తనాల అక్రమ వ్యాపారం చేస్తూ లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాళ్లపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యాపారి దాదాపు మూడు సంవత్సరాలుగా చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వేప విత్తనాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి రాళ్లపల్లిలో తన స్థలంలో ఏర్పాటుచేసిన ఒక యంత్రం ద్వారా వేప విత్తనాలను శుభ్రం చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నాడని, వారానికి 5 నుండి 10 లారీల వేప విత్తనాలను ఇక్కడ శుభ్రం చేసి ఇతర ప్రాంతాలకు పంపిస్తుంటాడని ప్రజలు తెలిపారు. ఇంతవరకు బాగానే ఉన్నా సదరు వ్యాపారి ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం ఖాతరు చేయకుండా ప్రతి సంవత్సరం లక్షల్లో వ్యాపారం చేస్తుంటారని యదేచ్ఛగా అక్రమంగా వేప విత్తనాల వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంత పెద్ద వ్యాపారం చేయాలంటే ప్రభుత్వంనుండి అనుమతులు తీసుకోవాలి, ప్రభుత్వానికి జీఎస్టీకట్టాలి,తూకాల్లో అక్రమలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ సదరు వ్యాపారి వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా యదేచ్ఛగా అక్రమంగా వేపవిత్తనాల వ్యాపారం చేస్తున్నాడని గ్రామములోని విద్యావంతులు పేర్కొంటున్నారు. తూకాల్లో సైతం చాలా అక్రమాలకు పాల్పడుతున్నాడని, శుద్ధి చేసిన విత్తనాలను లారీల్లో రాత్రి వేళల్లో అక్రమ మార్గంలో ఇతర ప్రాంతాలకు తరలించి పెద్ద ఎత్తున అక్రమంగా లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నాడని మరోవైపు గ్రామంలోని బస్టాండు కు సమీపంలోనే వేప విత్తనాలను నానబెట్టి శుద్ధి చేస్తుండడంతో విపరీతమైన దుర్వాసన వస్తుందని దీంతో ఇప్పటికే చాలామంది ప్రజలు రోగాల బారిన పడ్డారని వారు వాపోయారు. దీంతోపాటు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడా ఈ దారిలోనే ఉండడంతో ఆ దుర్వాసనను భరించలేక విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఏ అధికారి కూడా పట్టించుకోవడంలేదని తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్వహిస్తున్న వేప విత్తనాల వ్యాపారాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.